నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
TMEDIA
11వ వార్షికోత్సవం
2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 322
పేజీలు : 3
శుక్రవారం 26.06.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



టీ మీడియా సిబ్బందికి, ప్రేక్షకులకు, వీక్షకులకు
11 వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
శుభాకాంక్షలతో..



రాధాకృష్ణ- కొండమణి
ఎల్ఐసి - పోస్టల్ ఏజెంట్స్, విశాఖపట్నం - 530022
సెల్ : 9490132636 , 9247479025


## తుంగభద్ర ప్రాజెక్టు

# కొత్త గేట్లు ప్రారంభం



- ప్రారంభించిన మూడు రాష్ట్రాల సీఎంలు, కేంద్రమంత్రి
- మేం నాలుగైదు టీఎంసీలే వాడుకుంటున్నాం : రేవంత్ రెడ్డి

**టీ మీడియా,జూన్25, బెంగళూరు**

తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోందని చెప్పారు. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలను తుంగభద్ర తీరుస్తుందన్న ఆయన తక్కువ మాట్లాడి ఎక్కువ పనులు చేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత అని అన్నారు. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ఉన్న నీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. నీటి సమస్యలు పరిష్కరించుకోకపోతే అవి నేరుగా వల్ల సముద్రంలో కలుస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. తుంగభద్ర జలాల సమస్యకు పరిష్కారం చూపాలనే ముగ్గురు సీఎంలు ఇక్కడ కలుసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం చర్చలు కొలిక్కి వచ్చాయని, కేంద్రమంత్రి సీఆర్? పాటిల్? పరిష్కారం చూపుతారని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజోలి బండ డైవర్షన్ స్కీం ద్వారా రావాల్సిన 15.9 టీఎంసీల్లో ఐదారు టీఎంసీలే వస్తున్నాయన్న ఆయన దాదాపు పది టీఎంసీల నీళ్లు తెలంగాణకు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**పరిష్కారానికి కలిసికట్టుగా పనిచేస్తాం :** తుంగభద్రలో మట్టి పేరుకుపోవడం, నీటి తరలింపు వంటి సమస్యలకు పరిష్కారం చూపాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. కర్ణాటక సీఎం డీకే శివకుమార్ సూచనతో సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రోజును చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబోతున్నారని, తుంగభద్ర ఒడ్డున చర్చలు చరిత్రలో గొప్ప నిర్ణయంగా మారబోతున్నాయని అన్నారు. ఈ నిర్ణయం అంతర్రాష్ట్ర జల వివాదాలకు పరిష్కారం చూపుతుందని విశ్వసిస్తున్నామని చెప్పారు.

“3 రాష్ట్రాల ప్రతినిధులం ఏది ఏమైనా సరే ఈ సమస్యకు పరిష్కారం చూపించాలి. ఈరోజు బళ్లారి వేదిక కావాలి. ఈ తుంగభద్ర డ్యామ్? నది ఒడ్డున శాశ్వతంగా సమస్యకు పరిష్కారం చూపించాలని, ఈరోజు ఒక ఆలోచన, పట్టుదలతో మేం ఇక్కడికి వచ్చాం. మా చర్చలు ఓ కొలిక్కి వచ్చాయి. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం, సీఆర్? పాటిల్? ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తారని మేము సంపూర్ణంగా విశ్వసిస్తున్నాం. ఈ రోజు తుంగభద్ర నది ఒడ్డున జరుగుతున్న చర్చలు చరిత్రలో గొప్ప నిర్ణయంగా మారబోతున్నాయి. ఈ నిర్ణయం తప్పకుండా కృష్ణ, తుంగభద్ర, గోదావరి నది జలాల్లో అంతర్రాష్ట్ర జల వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుందని మేం సంపూర్ణంగా విశ్వసిస్తున్నాం” – రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎం

### 15 టీఎంసీలు ఉంటే నాలుగైదే

అంతరాష్ట్ర జలవివాదాలు, సమస్యలకు కేంద్రమంత్రి పరిష్కారం చూపుతారని విశ్వసిస్తున్నామన్న ఆయన కేంద్ర జల్?శక్తిశాఖ మంత్రి సీఆర్? పాటిల్ మృదుస్వభావి అని అన్నారు. రాజోలిబండకు కేటాయించిన 15 టీఎంసీల్లో తెలంగాణ నాలుగైదు టీఎంసీలే వాడుకుంటోందని రాజోలిబండ సమస్యను సీఆర్ పాటిల్, చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మనందరి కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు ఏపీ సీఎం చంద్రబాబని, దేశంలో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నేత అని కొనియాడారు.

### 20వ గేటును ప్రారంభించిన సీఎం :

అంతకుముందు కర్ణాటకలోని హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్లను మూడు రాష్ట్రాల సీఎంలు డీకే శివకుమార్, రేవంత్ రెడ్డి, చంద్రబాబు, కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ కలిసి ప్రారంభించారు. తుంగభద్ర ప్రాజెక్టు 20వ గేటును సీఎం రేవంత్ రెడ్డి, 18వ గేటును కర్ణాటక సీఎం డీకే శివకుమార్, 19వ గేటును ఏపీ సీఎం చంద్రబాబు, 17వ గేటును కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ ప్రారంభించారు. తుంగభద్ర ప్రాజెక్టు గేట్ల ప్రారంభోత్సవం జరగడానికి ముందు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కలుసుకున్నారు. హోస్పేట్‌లోని ఐఆర్?బీ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్? రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రితో తుంగభద్రపై... సీఎంల కీలక భేటీ

- మర్యాదపూర్వక సత్కారాలు

**టి మీడియా ,జూన్ 25 ,హోసపేట :** తుంగభద్ర జలాశయం నూతన గేట్ల ప్రారంభోత్సవ చారిత్రాత్మక ఘట్టానికి ముందే అటు దక్షిణ భారత రాజకీయాల్లో, ఇటు అంతర్రాష్ట్ర జలవనరుల సమన్వయంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఒక అపూర్వమైన సంచలన భేటీ చోటుచేసుకుంది. కర్ణాటకలోని హోసపేట పట్టణంలో గల ఐఆర్బీ అతిథి గృహం వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అత్యంత [illegible] సమావేశమయ్యారు. సౌత్ ఇండియాలోని మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రితో కలిసి ఒకే టేబుల్‌పై అంతర్రాష్ట్ర నీటి సమస్యలు మరియు ప్రాజెక్టుల భద్రతపై చర్చలు జరపడం రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి రేపింది.



**ఫెడరల్ స్ఫూర్తితో ప్రాజెక్టుల పునరుద్ధరణ -- కేంద్రమంత్రి హర్షం**

గతంలో తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోయిన క్లిష్ట పరిస్థితుల్లో మూడు రాష్ట్రాలు ,కేంద్ర ప్రభుత్వం కలిసి సమన్వయంతో పనిచేసిన తీరును ఈ భేటీలో నేతలు గుర్తుచేసుకున్నారు.

**నూతన గేట్ల సాంకేతికత**

డ్యామ్ భద్రతకు సంబంధించి అత్యాధునిక రక్షణ చర్యలపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముగ్గురు ముఖ్యమంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. అంతర్రాష్ట్ర నదీ జలాల బోర్డుల సమన్వయాన్ని మరింత పటిష్టం చేయాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ మంత్రుల భాగస్వామ్యం: ఈ కీలక అంతర్రాష్ట్ర మర్యాదపూర్వక భేటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అలాగే రాష్ట్ర జలవనరుల అభివృద్ధి (నీటిపారుదల) శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా అధికారికంగా పాల్గొన్నారు. రాయలసీమ మరియు ఏపీ పరివాహక ప్రాంతాల ప్రయోజనాలకు సంబంధించి నూతన గేట్ల నిర్వహణ అత్యంత కీలకం కానుందని ఏపీ మంత్రులు ఈ సందర్భంగా వివరించారు.

**మర్యాదపూర్వక సత్కారాలు -- రాజకీయ మైత్రి**

సమావేశం ముగిసిన అనంతరం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆతిథ్య హోదాలో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో పాటు, పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులైన చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డిలను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాల మధ్య ఎలాంటి జలవివాదాలు ఉన్నా వాటిని ఇదే విధమైన ఫెడరల్ స్ఫూర్తితో, స్నేహపూర్వక వాతావరణంలో చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని ముఖ్యమంత్రులు ముగ్గురూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. తుంగభద్ర నూతన గేట్ల పునరుద్ధరణ పనులను రికార్డు సమయంలో పూర్తి చేసిన కర్ణాటక ఇంజనీర్లను, సమన్వయం చేసిన ఏపీ, తెలంగాణ ఇరిగేషన్ అధికారులను ఈ సందర్భంగా నేతలు ప్రత్యేకంగా అభినందించారు.

# వెనెజువెలా భూకంపాలు - 32 మంది మృతి

- ఎమర్జెన్సీ ప్రకటించిన ప్రభుత్వం- ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

**టి మీడియా ,జూన్ 25 , ఢిల్లీ బ్యూరో**

భారీ భూకంపాలతో వెనెజువెలా అతలాకుతలమైంది. వరుసగా సంభవించిన రెండు శక్తివంతమైన భూకంపాల వల్ల ఇప్పటివరకు 32 మంది మృతిచెందారని వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ తెలిపారు. 700మందికిపైగా గాయపడ్డారని వెల్లడించారు. అయితే 10 వేల నుంచి లక్ష మంది ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని అమెరికా జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు అమెరికా సిద్ధంగా ఉందంటూ అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో వెనెజువెలా ప్రజలకు భారత్ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

మిగతా 3లో..



## సంగారెడ్డి జిల్లాలో అరుదైన ఖనిజ సంపద..

### జీఎస్ఐ గుర్తింపు



**టీ మీడియా,జూన్25,జహీరాబాద్ :**

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అరుదైన ఖనిజ నిల్వలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్లో అరుదైన ఖనిజ సంపదను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) గుర్తించింది. మొగుడంపల్లి మండలం పర్వతాపూర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో ఈ ఖనిజ నిక్షేపాలు భారీ స్థాయిలో ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు.

వెనేడియం, టైటానియం ఖనిజాల ప్రాధాన్యత ప్రపంచవ్యాప్తంగా అరుదుగా లభించే ఖనిజాల్లో వెనేడియం కీలకమైంది. అధిక ధృడత్వం కలిగి ఉక్కు తయారీ, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు, దీర్ఘకాలం నిల్వచేసే బ్యాటరీలు, అణు, రక్షణ రంగ పరికరాల తయారీలో దీనిని ఉపయోగిస్తారు. పునరుత్పాదక శక్తి నిల్వల వ్యవస్థకు డిమాండ్ పెరుగుతున్నందున వెనేడియంకు ప్రాధాన్యత పెరుగుతోంది. అలాగే, ఏరోస్పేస్ రంగానికి టైటానియం వెన్నెముకగా మారనుంది. తక్కువ బరువు, అధిక లాభం, తుప్పును నిరోధించే లక్షణాల కారణంగా టైటానియంను అంతరిక్ష నౌకలు, క్షిపణి వ్యవస్థలు, నౌకాదళ పరికరాలు, విమానాల తయారీ, వైద్య పరికరాల తయారీలో వినియోగిస్తారు. ఈ నేపథ్యంలో ఈ నెల 11న జీఎస్ఐ నిర్వహించిన పరిశోధనలో 800 ఎకరాల్లో 15.25 మిలియన్ టన్నుల వెనేడియం, 87 మిలియన్ టన్నుల అల్యూమినియం లెటరైట్, టైటానియం నిక్షేపాలు ఉన్నట్లు కనుగొన్నారు. కొత్తగా కనుగొన్న ఈ ఖనిజ బ్లాక్ను కేంద్ర గనుల మంత్రిత్వశాఖ ఇటీవల ఈవేలం వేసింది. వేలంలో పర్వతాపూర్ బ్లాక్ను ఎన్ఎల్సీ ఇండియా సంస్థ దక్కించుకున్నట్లు గనుల శాఖ వెల్లడించింది.

# పాఠ్యపుస్తకాల్లో 'ఎమర్జెన్సీ' పాఠం

## ఎన్‌సీఈఆర్‌టీ కీలక నిర్ణయం



**టి మీడియా ,జూన్ 25 , ఢిల్లీ బ్యూరో :** భారత రాజకీయ చరిత్రలో అత్యంత వివాదాస్పదంగా భావించే 'జాతీయ అత్యవసర పరిస్థితి' (ఎమర్జెన్సీ) విధించి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి కీలక నిర్ణయం తీసుకుంది. తొమ్మిదో తరగతి సామాజిక శాస్త్రం పాఠ్య పుస్తకంలో ఎమర్జెన్సీకి సంబంధించిన పాఠాన్ని ప్రవేశపెట్టింది. ఈ అత్యవసర పరిస్థితిని భారత 'ప్రజాస్వామ్యానికి ఎదురైన అతిపెద్ద అంతర్గత సవాళ్లలో ఒకటి'గా ఈ పాఠ్యాంశంలో చెప్పుకొచ్చింది. ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన కొత్త సామాజిక శాస్త్ర పుస్తకం 'అండర్‌స్టాండింగ్ సొసైటీ: ఇండియా అండ్ బియాండ్'లోని ఓ అధ్యాయంలో భారత ప్రజాస్వామ్య బలాలు, సవాళ్లను విశ్లేషిస్తూ ఈ ఎమర్జెన్సీ విభాగాన్ని చేర్చినట్లు ఎన్‌సీఈఆర్‌టీ అధికారి ఒకరు అధికారికంగా ధృవీకరించారు.

### ఇంతకీ పాఠ్యపుస్తకంలో ఏముందంటే!

1975 నుంచి 1977 వరకు దేశంలో కొనసాగిన అత్యవసర పరిస్థితి విధించడానికి దారితీసిన పరిస్థితులను ఈ పుస్తకంలో ఎన్‌సీఈఆర్‌టీ వివరించింది. ఆ సమయంలో దేశాన్ని పీడించిన తీవ్ర నిరుద్యోగ సమస్య, అదుపులేకుండా పెరిగిన ద్రవ్యోల్బణం, ప్రభుత్వ దుష్పరిపాలన వంటి అంశాలు ప్రజల్లో, ముఖ్యంగా యువతలో తీవ్ర ఆగ్రహానికి కారణమయ్యాయని పుస్తకంలో పేర్కొంది. ఈ పరిణామాల వల్ల దేశంలోని వివిధ ప్రాంతాల్లో భారీ ఎత్తున ప్రజా నిరసనలు, ఉద్యమాలు వెలువెత్తాయని వెల్లడించింది. ఎమర్జెన్సీ కాలంలో దేశంలో నెలకొన్న తీవ్రమైన పరిస్థితులను, రాజ్యాంగ ఉల్లంఘనలను ఈ పాఠ్యాంశంలో పొందుపర్చింది. ఎమర్జెన్సీ 21 నెలల కాలంలో భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన అత్యధిక ప్రాథమిక హక్కులను పూర్తిగా రద్దు చేసినట్లు, ప్రజాస్వామ్యానికి జీవనాడి లాంటి పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు విధించినట్లు స్పష్టం చేసింది.

**జయప్రకాశ్ నారాయణ్ పోరాటం గురించి**

ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా 'లోక్‌నాయక్'గా యావత్ భారతదేశ ప్రజల గుండెల్లో నిలిచిన ప్రముఖ సోషలిస్టు నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ నడిపించిన చారిత్రక ప్రజా ఉద్యమానికి ఎన్‌సీఈఆర్‌టీ ఈ పుస్తకంలో ప్రత్యేక స్థానం కల్పించింది. ముఖ్యంగా బిహార్, గుజరాత్ రాష్ట్రాల్లో విద్యార్థులను, సామాన్య పౌరులను ఆయన ఏ విధంగా ఏకం చేశారో, వ్యవస్థలోని అవినీతికి వ్యతిరేకంగా ఎలా ఉద్యమించారో వివరించింది.

మిగతా 3లో..

# 16 రాష్ట్రాలు.. 60 టీమ్‌లు..

## సీబీఐ దర్యాప్తులో సంచలన విషయాలు!



**టీ మీడియా,జూన్25, చెన్నై :**

డిజిటల్ అరెస్ట్ పేరుతో ప్రజలను భయపెట్టి డబ్బు వసూలు చేస్తున్న సైబర్ మోసగాళ్ల నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు సీబీఐ భారీ ఆపరేషన్ చేపట్టింది. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పంజాబ్, గుజరాత్, ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, అస్సాం, పశ్చిమబెంగాల్, మణిపూర్, కర్ణాటక, ఒడిశా తదితర 16 రాష్ట్రాల్లో దాదాపు 60 ప్రత్యేక బృందాలతో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఈ క్రమంలోనే డిజిటల్ ఫ్రాడ్ నెట్‌వర్క్ సుమారు 200కి పైగా


T MEDIA బ్రేకింగ్

## 11వ వార్షికోత్సవ

11 YEARS ANNIVERSARY

## భారీ తగ్గింపు - యాడ్ రేట్లు

రిటైర్ అయ్యే ఉద్యోగులకు, వారి కుటుంబాలకు, సహోద్యోగులు ఇచ్చే అభినందనలకు ప్రత్యేక ఆఫర్:

| సైజ్ | సైజ్ వివరణ | రెగ్యులర్ రేట్ | 11వ యానివర్సరీ ఆఫర్ |
|---|---|---|---|
| ఫుల్ పేజీ | 12" x 18" – పూర్తి పేజీ | ~~₹12,000~~ | ₹5,000 మాత్రమే |
| 1/2 పేజీ | 12" x 9" – అర్ధ పేజీ | ~~₹7,000~~ | ₹3,000 మాత్రమే |
| 1/4 పేజీ | 6" x 9" – క్వార్టర్ పేజీ | ~~₹4,000~~ | ₹1,500 మాత్రమే |

బోనస్: ప్రతి బుకింగ్‌పై రిటైర్డ్ ఉద్యోగి ఫోటో + 20 పదాల అభినందన సందేశం ఉచిత డిజైన్.

Congratulations

బుకింగ్ కోసం:
8919710365, 7382990365, 8500459365

రిటైర్మెంట్ అంటే ముగింపు కాదు.



- ఇది కొత్త అధ్యాయానికి శుభారంభం.
- మనవడికి కథలు చెప్పే సమయం.
- పొలంలో పనిచేసే సమయం.
- సమాజానికి గురువుగా ఉండే సమయం.

టీ మీడియా వాగ్దానం:

- మీరు చేసిన సేవను మేము మరవం.
- మీ అనుభవాన్ని మేము గౌరవిస్తాం.

“రిటైర్డ్ ఉద్యోగుల వేదిక”

మీ సమస్యలు, మీ సూచనలు, మీ జ్ఞాపకాలు – ప్రతి నెలా మా పేజీల్లో.



మీ సేవ – మా గౌరవం

# లండన్ హైకోర్టులో నీరవ్ మోదీకి బిగ్ షాక్

- బిఓఐకి రూ.100 కోట్లకుపైగా చెల్లించాలని తీర్పు

**టి మీడియా ,జూన్ 25 , ఢిల్లీ బ్యూరో :**

భారతీయ బ్యాంకులను రూ.వేల కోట్ల మేర మోసం చేసి పరారీలో ఉన్న డైమండ్ వ్యాపారి నీరవ్? మోదీకి గట్టి షాక్ తగిలింది. వ్యక్తిగత రుణ హామీకి సంబంధించిన వడ్డీతో సహా మొత్తం 11.5 మిలియన్ డాలర్లకు ( సుమారు రూ.100 కోట్లు) పైగా మొత్తాన్ని బ్యాంక్ ఆఫ్ ఇండియాకు నీరవ్ మోదీ చెల్లించాలని లండన్ హైకోర్టు తీర్పునిచ్చింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ లో 2 బిలియన్ డాలర్ల కుంభకోణం, మనీ లాండరింగ్ కేసులో భారత్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ, దుబాయ్‌లో ఉన్న తన సొంత కంపెనీ 'ఫైర్‌స్టార్ డైమండ్ ఎఫ్‌జెడ్‌ఈ' తీసుకున్న రుణానికి తాను ఇచ్చిన వ్యక్తిగత హామీ చెల్లుబాటును లండన్ హైకోర్టులో సవాల్ చేశారు నీరవ్ మోదీ. ఈ క్రమంలో విచారణ జరిపిన లండన్ హైకోర్టు జడ్జి జస్టిస్ సైమన్ టింక్లర్ కీలక తీర్పు వెల్లడించారు. యూకే జైలు వ్యవస్థలో పత్రాల బదిలీలో జాప్యం వంటి కారణాలతో సంక్లిష్టంగా మారిన సుదీర్ఘ న్యాయ ప్రక్రియ అనంతరం బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అనుకూలంగా తీర్పునిచ్చారు. బ్యాంక్ ఆఫ్ ఇండియాకు నీరవ్ మోదీ 11 మిలియన్ డాలర్లకు పైగా చెల్లించాలని ఆదేశించారు.

**ఆ లోన్‌కు నీరవే బాధ్యత వహించాలి**

"బ్యాంక్ ఆఫ్ ఇండియా 'ఫైర్‌స్టార్ డైమండ్ ఎఫ్‌జెడ్‌ఈ'కి ఇచ్చిన లోన్‌కు నీరవ్ మోదీ వ్యక్తిగత హామీ ఇచ్చారు. దీంతో ఆయనే ఈ లోన్‌కు వ్యక్తిగతంగా బాధ్యుడు. దీంతో ఆ బ్యాంకుకు 11 మిలియన్ డాలర్లకు పైగా నీరవ్ మోదీ చెల్లించాలి. భారతీయ చట్టం ప్రకారం ఈ వ్యక్తిగత హామీ చెల్లనిది లేదా అమలు చేయలేనిది కాదు. కాబట్టి వ్యక్తిగత హామీ కింద బ్యాంక్ ఆఫ్ ఇండియాకు నీరవ్ మోదీ మొత్తం 4,105,189.34 డాలర్లు చెల్లించాలి. ఆ మొత్తంపై చెల్లించాల్సిన వడ్డీ 2026 మార్చి నాటికి సుమారు 11.5 మిలియన్ డాలర్లకు చేరుకుంది. ఆ తర్వాతి మూడు నెలలకు కూడా అదనపు వడ్డీ కట్టాలి. " అని లండన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సైమన్ టింక్లర్ వ్యాఖ్యానించారు.



**అసలేం జరిగిందంటే?**

2012 జులైలో బ్యాంక్ ఆఫ్ ఇండియా నీరవ్ మోదీకి చెందిన ఫైర్‌స్టార్ గ్రూప్‌లోని దుబాయ్ ఆధారిత సబ్ కంపెనీ అయిన 'ఫైర్‌స్టార్ డైమండ్ ఎఫ్‌జెడ్‌ఈ' పెద్ద మొత్తంలో లోన్ ఇచ్చింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి ఈ కంపెనీ తీసుకున్న రుణానికి గానూ 2012 ఆగస్టు 3న నీరవ్ మోదీ వ్యక్తిగత హామీ పత్రంపై సంతకం పెట్టారు. కంపెనీ ఒకవేళ రుణం కట్టలేకపోతే తానే స్వయంగా బాధ్యత వహిస్తానని అందులో తెలిపారు. అయితే 2018 ప్రారంభంలో పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసం చేశారని నీరవ్ మోదీపై అభియోగాలు వచ్చాయి. దీంతో ఫైర్‌స్టార్ గ్రూప్ ఆర్థిక పరిస్థితి గణనీయంగా క్షీణించింది. ఫైర్‌స్టార్ డైమండ్ ఎఎఫ్‌జెడ్‌ఈ చెల్లింపులో విఫలమైన తర్వాత ఆ వ్యక్తిగత హామీ ఆధారంగా నీరవ్ మోదీపై స్వతంత్ర రుణ వసూలు చర్యలను బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రారంభించింది. బకాయిలను చెల్లించాలని కోరుతూ బ్యాంక్ నీరవ్ మోదీకి డిమాండ్ నోటీసులను జారీ చేసింది. పదేపదే డిమాండ్ చేసినప్పటికీ బ్యాంకుకు ఎటువంటి చెల్లింపు జరగలేదు. అంతలోనే ఈ రుణ వసూలు చర్యలను నీరవ్ మోదీ లండన్ హైకోర్టులో సవాల్ చేశారు. ఆ వ్యక్తిగత హామీని అమలు చేయడం సాధ్యం కాదని, అలాగే చెల్లింపు కోసం బ్యాంకు సరైన పద్ధతిలో డిమాండ్ చేయలేదని ఆయన తరపు న్యాయవాదులు వాదించారు. రుణ గడువును ముందస్తుగా ముగించి, తక్షణమే చెల్లింపును కోరేందుకు బ్యాంకుకు తగిన కారణాలు లేవని వాదించారు. 2018 ఏప్రిల్- 2025 అక్టోబర్ వరకు తాను భారత్‌లో లేనందున బ్యాంకు జారీ చేసిన నోటీసులు తనకు అందలేదని మోదీ పేర్కొన్నారు. అయితే లండన్ హైకోర్టు ఈ వాదనలను తోసిపుచ్చింది. నీరవ్ మోదీకి బ్యాంక్ ఆఫ్ ఇండియా నోటీసులు సక్రమంగా అందాయని పేర్కొంది. నీరవ్ మోదీ ప్రస్తుతం ఉన్న యునైటెడ్ కింగ్‌డమ్ జైలుకు 2025 అక్టోబర్ నాటి డిమాండ్ నోటీసు పంపారని వెల్లడించింది.



## ఇన్కమ్ టాక్స్ పరిధిని పెంచాలి

- టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి . కృష్ణయ్య

**టీ మీడియా, జూన్ 25, వనపర్తి బ్యూరో :**

కేంద్ర ప్రభుత్వము ఉద్యోగ, ఉపాధ్యాయులకు 14 సంవత్సరాల నుంచి ఇన్కమ్ టాక్స్ పరిమితిని పెంచడం లేదని టీఎస్ యుటిఎఫ్ ఆరోపించింది. గురువారం ఎస్ టి ఎఫ్ ఐ, టీఎస్ యుటిఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలోభాగంగా గురువారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి . కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2020 విద్యా విధానాన్ని అమలు విరమించుకోవాలని, ఇన్కమ్ టాక్స్ పరిధిని పెంచాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు , ఉద్యోగులకు ఓపిఎస్సి అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి ను వెంటనే ప్రకటించి,5 డిఏలను విడుదల చేయాలని, పాఠశాల కుదింపును ప్రభుత్వం విరమించుకోవాలని, అవసరమైన చోట ఉపాధ్యాయులను డిఎస్సి ద్వారా నియామకం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు తిమ్మప్ప, లక్ష్మణ్ నాయక్, వెంకటేష్, శ్రీరామ్, మల్లేష్,నరసింహ, జి. కృష్ణ, రామచంద్రయ్య,శ్రావణ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో రియల్ భూమ్..

- ఆ ప్రాంతంలో రూ.80వేలు పలికిన గజం భూమి ధర!

**టి మీడియా ,జూన్ 25 , హైదరాబాద్ బ్యూరో :**



హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) చేపట్టిన మెడిపల్లి రెసిడెన్షియల్ లేఅవుట్ మూడో విడత ఈ-వేలానికి విశేష స్పందన లభించింది. బుధవారం నిర్వహించిన ఈ-వేలంలో అమ్మకానికి ఉంచిన 68 ప్లాట్లలో 63 ప్లాట్లు విక్రయమయ్యాయి. దీంతో హెచ్ఎండీఏకు సుమారు రూ.120 కోట్ల ఆదాయం సమకూరింది. హైదరాబాద్ తూర్పు ప్రాంతంలో నివాస స్థలాలపై ఉన్న డిమాండ్‌కు ఈ వేలం మరోసారి నిదర్శనంగా నిలిచింది.వేలంలో చదరపు గజానికి గరిష్ఠంగా రూ.80 వేల వరకు ధర పలికింది. సగటున చదరపు గజం రూ.56,260కు విక్రయమైంది. పలు ప్లాట్లకు ఒకటి కంటే ఎక్కువ మంది పోటీగా బిడ్లు వేయడంతో ధరలు బాగా పెరిగాయి. ముఖ్యంగా నివాస గృహం నిర్మించాలనుకునే వారు, భవిష్యత్ పెట్టుబడిగా భూమి కొనుగోలు చేయాలనుకునే వారు ఈ వేలంలో ఆసక్తిగా పాల్గొన్నారు.మెడిపల్లి ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నివాస కేంద్రంగా మారుతుండటం, రహదారి అనుసంధానం, నగరానికి సులభ రాకపోకలు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలు కొనుగోలుదారులను ఆకర్షించినట్లు అధికారులు తెలిపారు. హెచ్ఎండీఏ అభివృద్ధి చేసిన లేఅవుట్లపై ప్రజలకు ఉన్న నమ్మకం ఈ వేలం ద్వారా మరోసారి స్పష్టమైందన్నారు.ఈ-వేలం పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర నగరాల్లో ఉన్న కొనుగోలుదారులు కూడా సులభంగా బిడ్లు దాఖలు చేసే అవకాశం లభించింది. పోటీ ఎక్కువగా ఉండటంతో పలు ప్లాట్ల ధరలు అంచనాలను మించాయని అధికారులు పేర్కొన్నారు.ఈ విజయవంతమైన వేలంతో మెడిపల్లి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు మరింత వేగం పుంజుకునే అవకాశముందని హెచ్ఎండీఏ అభిప్రాయపడింది. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధి, కొత్త పెట్టుబడులు, నివాస ప్రాజెక్టుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. హెచ్ఎండీఏ చేపడుతున్న ప్రణాళికాబద్ధమైన లేఅవుట్లకు మార్కెట్లో మంచి ఆదరణ కొనసాగుతున్నట్లు ఈ వేలం ఫలితాలు వెల్లడిస్తున్నాయి.

## మొదటి ఐటీ టవర్ ఇక లేనట్లే.?

- భూగర్భ నీటి సంపు దెబ్బతినడంతోనే కూల్చివేత

**టి మీడియా ,జూన్ 25 ,హైదరాబాద్:**



భారతదేశ ఐటీ హబ్‌గా వెలుగొందుతున్న నవ్యాంధ్ర మరియు తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరంలో సరిగ్గా 39 ఏళ్ల క్రితం సరికొత్త టెక్నాలజీ శకానికి నాంది పలికిన చారిత్రాత్మక చిహ్నం ఇక చరిత్ర పుటల్లోనే మిగిలిపోనుంది. హైదరాబాద్ నగరంలోనే నిర్మించబడిన మొట్టమొదటి ఐటీ భవనం , బేగంపేటలోని ప్రసిద్ధ 'ఇంటర్‌గ్రాఫ్' బిల్డింగ్ ఇకపై కనిపించదు. భవన నిర్మాణ మౌలిక వసతులు, అంతర్గత సాంకేతిక లోపాల కారణంగా ఈ చారిత్రక కట్టడాన్ని యాజమాన్యం పూర్తిగా కూల్చివేస్తోంది. హైదరాబాద్ సైబరాబాద్‌గా, హైటెక్ సిటీగా రూపాంతరం చెందడానికి దశాబ్దాల ముందే.. బేగంపేట వేదికగా ఐటీ సేవలు ప్రారంభమయ్యాయి.

**1987లోనే అడుగుపెట్టిన అమెరికన్ ఎంఎన్‌సీ**

నేడు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి గ్లోబల్ ఐటీ దిగ్గజాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన హైదరాబాద్‌లో.. 1987వ సంవత్సరంలోనే మొట్టమొదటి అంతర్జాతీయ ఐటీ కంపెనీ అడుగుపెట్టింది. అమెరికాకు చెందిన ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీ అయిన 'ఇంటర్‌గ్రాఫ్ కన్సల్టింగ్' బేగంపేటలో అప్పట్లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఒక అత్యాధునిక ఐటీ టవర్‌ను నిర్మించింది.నాడు వందలాది మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు ఉపాధి కల్పిస్తూ, హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ ఐటీ పటంలో గుర్తింపు తెచ్చిన ఘనత ఈ భవనానిదే. భాగ్యనగరంలో సాఫ్ట్‌వేర్ సంస్కృతికి, బహుళ అంతస్తుల ఐటీ కార్యాలయాల నిర్మాణాలకు ఇదే తొలి పునాదిగా నిలిచింది.

**భూగర్భ నీటి సంపు దెబ్బతినడంతోనే కూల్చివేత**

గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న ఈ చారిత్రాత్మక భవనాన్ని అకస్మాత్తుగా కూల్చివేస్తుండటంతో స్థానికులు, పాత తరం ఐటీ ఉద్యోగులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక బేగంపేట పోలీసులను సంప్రదించగా అసలు కారణాన్ని వెల్లడించారు. భవన భూగర్భంలో ఉన్న భారీ 'నీటి సంపు' కాలక్రమేణా తీవ్రంగా దెబ్బతిన్నట్లు ల్యాబ్ నివేదికల్లో తేలింది.నీటి సంపు దెబ్బతినడం వల్ల భవన పునాదుల్లోని పిల్లర్లకు, ఇనుప రాడ్లకు తుప్పు పట్టి.. కాంక్రీట్ బలహీనపడింది. దీనివల్ల బహుళ అంతస్తుల భవనం ఏ క్షణంలోనైనా కుప్పకూలే ప్రమాదం ఉందని, చుట్టుపక్కల నివాసాల రక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇంజనీరింగ్ నిపుణులు ధృవీకరించారు. ప్రమాదకరంగా మారిన ఈ చారిత్రక ఐటీ భవనాన్ని ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగానే క్రేన్లు, అత్యాధునిక యంత్రాల సహాయంతో యాజమాన్యం సురక్షితంగా కూల్చివేస్తున్నట్లు బేగంపేట పోలీసులు అధికారికంగా స్పష్టం చేశారు. దీంతో హైదరాబాద్ ఐటీ ప్రస్థానానికి ఐకానిక్ చిహ్నంగా నిలిచిన ఒక అద్భుతమైన అధ్యాయం ముగిసినట్లయింది.

## పాఠ్యపుస్తకాల్లో 'ఎమర్జెన్సీ' పాఠం

1977లో ఎమర్జెన్సీని ఎత్తివేసిన తర్వాత దేశంలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ప్రాధాన్యతను కూడా ఎన్‌సీఈఆర్‌టీ వెల్లడించింది. ఆ ఎన్నికల్లో భారత ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా అత్యంత శక్తివంతమైన తీర్పును ఇచ్చారని, అప్పటి వరకు దేశాన్ని ఏలిన అధికార పక్షాన్ని ఘోరంగా ఓడించారని పేర్కొంది. ఈ చారిత్రాత్మక ఓటమి భారత ప్రజాస్వామ్య వ్యవస్థ అసలైన బలాన్ని, పటిష్టతను ప్రపంచానికి చాటిచెప్పిందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ఎంత ముఖ్యమో నిరూపించిందని విశ్లేషించింది.

గతంలో జరిగిన ఎమర్జెన్సీని మాత్రమే కాకుండా, ప్రస్తుత కాలంలో అంతర్జాతీయంగా, దేశీయంగా ప్రజాస్వామ్య వ్యవస్థల మనుగడకు ముప్పుగా మారుతున్న పలు ఆధునిక సవాళ్లను కూడా ఈ అధ్యాయంలో ఎన్‌సీఈఆర్‌టీ చేర్చింది. సోషల్ మీడియా యుగంలో తప్పుడు సమాచారం, తప్పుదోవ పట్టించే వార్తలను గురించి వివరించింది. నిరసనల పేరుతో ప్రభుత్వ, ప్రజా ఆస్తులను నాశనం చేయడం, పౌర నియమాలను ఉల్లంఘించడం సమాజానికి ఎలా నష్టమో స్పష్టం చేసింది. దేశ పురోగతికి అడ్డుగా నిలుస్తున్న పేదరికం, ప్రాంతీయవాదం, సామాజిక వివక్ష, లింగ అసమానతలు ప్రజాస్వామ్యానికి ప్రధాన సవాళ్లుగా చెప్పింది.

భారత ప్రజాస్వామ్య విస్తృతిని విద్యార్థులకు మరింత అర్థమయ్యేలా చెప్పేందుకు కొన్ని ఆసక్తికర గణాంకాలను కూడా ఇచ్చారు. 2024 నాటికి దేశంలో 96.8 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారని, దేశవ్యాప్తంగా ఉన్న విస్తృత పోలింగ్ కేంద్రాల నెట్‌వర్క్ గురించి ప్రస్తావించారు. అలాగే, క్షేత్రస్థాయి ప్రజాస్వామ్యానికి ఉదాహరణగా గుజరాత్‌లోని ఒక పంచాయతీని, త్రిపురలోని మహిళా సానుకూల పంచాయతీని కేస్ స్టడీలుగా చేర్చారు. స్థానిక సంస్థల్లో మహిళల ఓటు హక్కులు, వారికి కల్పించిన రిజర్వేషన్ల గురించి కూడా ప్రత్యేక విభాగంలో వివరించారు.

## నటితో లింక్ పెడుతూ సీఎం విజయ్‌పై అనుచిత వ్యాఖ్యలు..

- మాజీ మంత్రిపై కేసు

**టీ మీడియా,జూన్25, చెన్నై**

తమిళనాడులో రాజకీయ వాతావరణం రోజురోజుకూ వేడెక్కుతోంది. అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఇటీవల ఓ కార్యక్రమంలో డీఎంకే ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనితా రాధాకృష్ణన్ చేసిన ప్రసంగం వివాదాస్పదమైంది. ఓ సినిమా నటితో లింక్ పెడుతూ తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌పై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యల పట్ల అభ్యంతరం వ్యక్తంచేస్తూ టీవీకే నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు మాజీ మంత్రిపై మూడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.సినిమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చి తాను ఇరుక్కుపోయానన్న భావనలో సీఎం విజయ్ ఉన్నారంటూ అనితా రాధాకృష్ణన్ వ్యాఖ్యానించారు. గతంలో ఇంట్లో నటితో కలిసి



హాయిగా ఉంటున్న తాను.. ఇప్పుడు రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానా? అని విజయ్ చింతిస్తున్న ఆయన కామెంట్స్ చేశారు. తాను ఓ వ్యాపారినని గుర్తు చేసుకున్న మాజీ మంత్రి.. తన షాప్‌కు వచ్చేవారి ముఖాలను చూసి వారు ఏదైనా కొనేందుకు వచ్చారో? అప్పు అడిగేందుకు వచ్చారో? తనకు తెలిసిపోతుందన్నారు. అలాగే విజయ్ ముఖాన్ని చూస్తే.. రాజకీయాలకు ఎందుకొచ్చానా? అని విజయ్ మదనపడుతున్నట్లు ఉందని తనకు అర్థమవుతోందన్నారు. ఆత్తూరులో సీఎం విజయ్‌పై ఆయన చేసిన వ్యాఖ్యల పట్ల అభ్యంతరం వ్యక్తంచేస్తూ టీవీకే కార్యకర్తలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు... మాజీ మంత్రిపై కేసు నమోదు చేశారు.

అక్రమ కేసులతో భయపెట్టలేరు

అయితే అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని మాజీ మంత్రి అనితా రాధాకృష్ణన్ స్పష్టం చేశారు. తనపై ఎన్ని కేసులు పెట్టినా.. నిజాలను నిర్భయంగా చెబుతూనే ఉంటానని.. ప్రజల హక్కుల కోసం పోరాటం ఆపబోమని అన్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్య హక్కులను అక్రమ కేసులతో అణచివేయడం సాధ్యం కాదని అన్నారు.మాజీ మంత్రి అనితా రాధాకృష్ణన్ సీఎం విజయ్‌పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు..దీనికి సంబంధించి ఆయనపై నమోదైన కేసు తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. టీవీకే, డీఎంకే నేతల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## చనిపోయినా ఠంచనుగా పింఛన్లు

- ప్రతినెలా బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్న నగదు

**టి మీడియా ,జూన్ 25 , హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ ప్రభుత్వం చేయూత పథకం కింద ప్రతినెలా వందలు సంవత్సరానికి వేల కోట్ల రూపాయలను వయోవృద్ధులకు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు వివిధ కుల వృత్తుల్లో ఉన్నవారికి పింఛన్ల రూపంలో చెల్లిస్తోంది. అయితే అక్రమంగా పింఛన్లు తీసుకుంటున్న వారిని తొలగించేందుకు సర్కారు ఇటీవల సజీవ నిర్ధారణ సర్వే చేపట్టింది. అందులో భాగంగా అధికారులు నేరుగా ఇళ్లకు వెళ్లి ఫేస్ రికగ్నిషన్ యాప్ ద్వారా మొబైల్?లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తున్నారు. ఈక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మృతిచెందిన వారికీ ఏళ్లుగా పింఛన్లు అందుతున్న అంశం ప్రస్తుతం వెలుగులోకి వచ్చింది. అయితే మృతుల పేర్లపై పంచాయతీ, మున్సిపల్‌శాఖ ఎప్పటికప్పుడు డెత్ సర్టిఫికెట్?లు జారీ చేస్తున్నా పింఛన్లు మాత్రం కొనసాగడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**రికవరీ చేస్తారా?**

ఉదాహరణకు చూస్తే వరంగల్ జిల్లాలో బ్యాంకుల ద్వారా పింఛన్లు తీసుకుంటున్న 51,988 మందిలో ఇప్పటివరకు 38,687 మంది లబ్ధిదారులను ముఖ గుర్తింపు యాప్ ద్వారా గుర్తించి విచారణ చేశారు. అందులో మొత్తం 1,807 మంది ఏళ్ల క్రితమే చనిపోయినా



వారి బ్యాంకు ఖాతాల్లో ప్రతినెలా నెలా పింఛను డబ్బులు జమ అవుతున్నట్లు గుర్తించారు. వచ్చే నెల నుంచి వారికి ప్రభుత్వం పింఛను నిలిపివేయనున్నట్లు విచారణ అధికారులు చెబుతున్నారు.

**చాలా వరకు బోగస్? ఉంటాయని అనుమానం**

అయితే ఇంతకాలం తీసుకున్న డబ్బులు రికవరీ చేస్తారా? అన్న అంశంపై మాత్రం ఎలాంటి స్పష్టతలేదు. మరోవైపు ఇతర రాష్ట్రాల్లో ఉంటూ పింఛన్లు పొందుతున్న వారు 22 మంది ఉండగా ముఖ గుర్తింపునకు హాజరు కానివారు 1,752, మానసిక వికలాంగులు 53, మంచానికే పరిమితమైనవారు 98 మంది ఉన్నారని అధికారులు గుర్తించారు. అయితే ఇప్పటివరకు అధికారులు గుర్తించని పింఛనుదారులు 423, ఆధార్ మిస్‌మ్యాచ్ అయినవారు 247 మందిలో చాలావరకు బోగస్ ఉండొచ్చనే అభిప్రాయాలు పెద్ద ఎత్తున వ్యక్తం అవుతున్నాయి.

**74.41శాతం పూర్తి**

జిల్లా పరిధిలోని మొత్తం 1,19,840 మంది లబ్ధిదారులకు ప్రతినెలా రూ.28.67 కోట్లు బ్యాంకులు, పోస్ట్? ఆఫీస్, గ్రామ పంచాయతీ కార్యదర్శుల ద్వారా పింఛన్లు పంపిణీ అవుతున్నాయి. అయితే పోస్ట్? ఆఫీస్, పంచాయతీ కార్యదర్శుల ద్వారా పింఛన్లు పొందుతున్న వారు తప్పనిసరిగా వేలిముద్ర, ఫేస్? రికగ్నిషన్ ద్వారా పింఛన్లు తీసుకుంటున్నారు. దీంతో బ్యాంకు అకౌంట్ల ద్వారా పింఛన్లు పొందుతున్న వారినే ముఖ గుర్తింపు యాప్ ద్వారా విచారణ చేస్తున్నారు. గత నెల 17 నుంచి మున్సిపాలిటీల్లో వార్డు అధికారులు, పంచాయతీల్లో గ్రామ పంచాయతీ సెక్రటరీలు నమోదు ప్రక్రియను చేపడుతున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 74.41శాతం నమోదు పూర్తవగా ఈ ప్రక్రియ నిర్వహణ గడువును ఈ నెల 27 వరకు తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది.

**ఇది ఇలా**

2018లో మంజూరైన జాబితాలో పింఛనుదారుడి పేరు నర్సింహులపేట, తండ్రి పేరు : హచ్యా, వయస్సు 66 సంవత్సరాలుగా నమోదైంది. నర్సింహులపేట పేరిట వృద్ధాప్య పింఛను ప్రతి నెల రూ.2016 జమ అవుతోంది. ఈ పింఛను గత ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే, ఐడీ నంబరు 22101012442 పేరిట మంజూరవుతుండగా, ప్రతి నెల ఎవరు తీసుకుంటున్నారనే విషయం మాత్రం అంతుచిక్కని మిస్టరీగా మారింది. ఎనిమిదేళ్లుగా పింఛను తీసుకొంటూ మళ్లీ వచ్చే నెల మంజూరుకు అధికారులు ప్రతిపాదనలు పంపిస్తూనే ఉన్నారు.

## వెనెజువెలా భూకంపాలు 32 మంది మృతి

**ఒకే ప్రాంతంలో రెండు భారీ భూకంపాలు**

అమెరికా భూగర్భ సర్వే సంస్థ (యూఎస్‌జీఎస్) వివరాల ప్రకారం, బుధవారం సాయంత్రం రాజధాని కారకాస్‌కు పశ్చిమాన ఉన్న శాన్ ఫెలిపే సమీపంలో మొదట 7.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. అనంతరం కొద్ది క్షణాల్లోనే యుమారే ప్రాంతం సమీపంలో మరో 7.5 తీవ్రతతో రెండో భూకంపం నమోదైంది. రెండు భూకంపాలు దాదాపు ఒకే ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని సంభవించడంతో విస్తృత స్థాయిలో నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు.

**అత్యవసర పరిస్థితి ప్రకటించిన వెనెజువెలా**

భారీ భూకంపాల నేపథ్యంలో వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగెజ్ దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. బుధవారం స్థానిక కాలమానం ప్రకారం జరిగిన ఈ విపత్తులో ప్రాణనష్టం సంభవించినట్లు ఆమె ధ్రువీకరించారు. టెలివిజన్ ద్వారా దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన రోడ్రిగెజ్, తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి సానుభూతి తెలిపారు. అయితే ఇప్పటివరకు 32 మంది ప్రాణాలు కోల్పోయారని, మరో 700 మంది గాయపడ్డారని వెల్లడించారు.

**కొనసాగుతున్న సహాయక చర్యలు**

భూకంపాల కారణంగా రాజధాని కారకాస్‌తో పాటు పలు ప్రాంతాల్లో భవనాలు కూలిపోయాయి. అనేక మంది శిథిలాల కింద చిక్కుకున్నారనే అనుమానంతో సహాయక బృందాలు విస్తృతంగా గాలింపు చేపట్టాయి. అత్యవసర స్పందన బృందాలు కూలిన భవనాల వద్ద శోధన చర్యలు కొనసాగిస్తున్నాయి. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలిస్తున్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్, సమాచార వ్యవస్థలు కూడా దెబ్బతిన్నట్లు సమాచారం.

**10 వేల నుంచి లక్ష వరకు మృతులుండొచ్చన్న అంచనా**

భూకంపాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని యూఎస్‌జీఎస్ ఆందోళనకర అంచనాలు విడుదల చేసింది. ఈ విపత్తులో మృతుల సంఖ్య 10 వేల నుంచి లక్ష వరకు ఉండే అవకాశం ఉందని పేర్కొంది. భారీ ప్రాణనష్టం, విస్తృత స్థాయిలో విధ్వంసం జరిగి ఉండవచ్చని హెచ్చరించింది. అయితే, ఈ సంఖ్యలు ప్రాథమిక అంచనాలు మాత్రమేనని, అధికారిక గణాంకాలు ఇంకా వెలువడాల్సి ఉందని అంతర్జాతీయ సంస్థలు స్పష్టం చేస్తున్నాయి.

సహాయక చర్యలకు సిద్ధమైన అమెరికా

అమెరికా అండగా నిలుస్తామని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. వరుసగా సంభవించిన రెండు శక్తివంతమైన భూకంపాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించి ఉండొచ్చని పేర్కొంటూ, అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు అమెరికా సిద్ధంగా ఉందన్నారు. వెనెజువెలాకు అత్యవసర సహాయాన్ని అందించేందుకు అమెరికా ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. అమెరికా విదేశీ సహాయ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక విపత్తు సహాయక బృందం, టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. శోధన, రక్షణ బృందాలు, వైద్య సహాయం, అత్యవసర మందులు, మానవతా సహాయ సామగ్రిని తొలి దశలోనే వెనిజులాకు పంపేందుకు చర్యలు చేపట్టినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. వెనెజువెలా తాత్కాలిక ప్రభుత్వ భాగస్వామ్యంతో సహాయక కార్యక్రమాలు సమన్వయం చేయనున్నట్లు తెలిపారు.

స్పందించిన ప్రధాని మోదీ

సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించిన ప్రధాని మోదీ, వెనెజువెలాలో సంభవించిన తీవ్ర భూకంపాలు తీవ్ర విధ్వంసానికి దారితీశాయని పేర్కొన్నారు. ఈ విపత్తుతో ప్రభావితమైన ప్రజలకు అవసరమైతే అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. "భారత్ ప్రజల తరఫున వెనెజువెలా ప్రభుత్వం, అక్కడి ప్రజలకు మా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాం. తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో బాధితులందరితో భారత్ సంఘీభావం ప్రకటిస్తోంది. అవసరమైన అన్ని రకాల సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు.



## 16 రాష్ట్రాలు.. 60 టీమ్‌లు..

**సీబీఐ దర్యాప్తులో సంచలన విషయాలు!**

సైబర్ ఫ్రాడ్ కేసుల్లో పాలుపంచుకున్నట్లు అనుమానం వ్యక్తి చేససింది. నిందితులు షెల్ కంపెనీలను సృష్టించి, మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా మోసాల ద్వారా వచ్చిన డబ్బును లాండరింగ్ చేయడంలో కీలక పాత్ర పోషించారని సీబీఐ ఆరోపించింది. దర్యాప్తులో సుమారు రూ.2 కోట్ల విలువైన అనుమానాస్పద లావాదేవీలు వెలుగులోకి వచ్చాయని.. సోదాల సమయంలో మొబైల్ ఫోన్లు, డిజిటల్ పరికరాలు, కీలక పత్రాలు, బ్యాంకు రికార్డులను సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపింది. ఈ ఆధారాలను ఫోరెన్సిక్ బృందాలు పరిశీలిస్తున్నాయని పేర్కొంది.

నకిలీ సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌తో మోసం

అయితే ఈ డిజిటల్ ఫ్రాడ్ నెట్ వర్క్ నిందితులు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌ను పోలిన నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి, దాని ద్వారా ప్రజలను భయపెట్టి డబ్బు వసూలు చేస్తున్నట్లు కూడా సీబీఐ దర్యాప్తులో తేలింది. నకిలీ కోర్టు ఉత్తర్వులు, ఫోర్జరీ పత్రాలు, దర్యాప్తు సంస్థల పేరుతో తయారు చేసిన డాక్యుమెంట్లను ఉపయోగించి సామాన్యులను మోసం చేస్తున్నట్టు గుర్తించింది. సుప్రీంకోర్టు రిజిస్ట్రీ నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది.

అంతర్జాతీయి స్థాయిలో డిజిటల్ ఫ్రాడ్

డిజిటల్ మోసాల నెట్‌వర్క్ కేవలం భారతదేశంలో మాత్రమే కాకుండా, విదేశాల్లోని ప్రజలను కూడా మోసం చేస్తున్నట్టు సీబీఐ గుర్తించింది. సంబంధిత దేశాల ఏజెన్సీలకు సమాచారం అందించి, వారితో సమన్వయం చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు చెప్పుకొచ్చింది. ఈ డిజిటల్ ఫ్రాడ్ నెట్ వర్క్ కి సంబంధించి సీబీఐ మరిన్ని అరెస్టులు, సోదాలు చేపట్టే అవకాశం ఉంది.

అధికారుల సూచనలు

ఈ నేపథ్యంలో జనాలకు అధికారులు కొన్ని కీలక సూచనలు చేశారు. డిజిటల్ అరెస్ట్, ఫేక్ కోర్టు నోటీసులు, వీడియో కాల్ మోసాలకు పాల్పడే వారి నుంచి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే అరెస్టు బెదిరింపులు, ఫేక్ కోర్టు లింకులు పట్టించుకోవద్దని ,సందేహం వచ్చిన వెంటనే స్థానిక పోలీసులు లేదా ఎఎవతీఎతీఅఎవ.ప్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.